క్లుప్తంగా

'నీళ్లు అందించకపోతే దీక్ష చేస్తా'

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు ప్రజలకు సరిపడా మిషన్ భగీరథ నీరు అందించకపోతే తాను త్వరలో దీక్ష చేపడతానని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడారు. ఉప ఎన్నిక సమయంలో ప్రతిరోజూ ప్రజలకు సరిపడా నీరు సరఫరా చేసిన అధికారులు, ఎన్నిక ముగిసిన వెంటనే నామమాత్రంగా సరఫరా చేస్తున్నారని ఆరోపించారు.

పాదయాత్రను విజయవంతంచేయాలి

మునుగోడు : ఉప ఎన్నిక సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా కాలయాపన చేస్తున్నందున ఈ నెల 7న చేపట్టే మౌన పాదయాత్రలో ప్రతి ఆర్టీసీ ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల చైర్మన్ కె. రాజిరెడ్డి కోరారు. మంగళవారం మునుగోడు జరిగిన ఆర్టీసీ ఉద్యోగుల సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్ర చౌటుప్పల్ నుంచి 7వ తేదీన ప్రారంభించి 9న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ముగుస్తుందన్నారు. ఎంవీ చారి, మారగోని అంజయ్య గౌడ్, కత్తుల యాదయ్య, కొవ్వూరి యాదయ్య, పల్లె సత్తయ్య, చిలువేరు చంద్రశేఖర్, దశరథ, గోపాల్‌రెడ్డి, ముత్యాలు, డి. విద్యాసాగర్‌రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనాలి

నల్లగొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలు, పోరాటాల్లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న నియోకవర్గాల్లో ట్రాక్టర్ ర్యాలీలు, ఏప్రిల్ 5న ఢిల్లీ పార్లమెంట్ ఎదుట నిర్వహించే ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సయ్యద్ హాషం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాలడుగు నాగార్జున, ప్రభావతి, ఎండీ. సలీం, దండెంపల్లి సత్తయ్య, పద్మ, నన్నూరి వెంకటరమణారెడ్డి, నలపరాజు సైదులు, భిక్షం, నర్సింహ, శ్రీకర్, లింగస్వామి, దండెంపల్లి సరోజ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత


యరగండ్లపల్లిలో అల్పాహారం అందజేస్తున్న దాత హరిబాబుశర్మ

సాక్షి ఎఫెక్ట్..

మర్రిగూడ : మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే క్రమంలో ఉదయం, సాయంత్రం అల్పాహారం లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆర్థాకలితో అలమటిస్తున్న 'పది'విద్యార్థుల కథనం శుక్రవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైంది. స్పందించిన యరగండ్లపల్లి పూజారి, దాత మంచెన హరిబాబు పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు మంగళవారం ముందుకువచ్చారు. వార్షిక పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులకు నిత్యం అల్పాహారం అందిస్తానన్నారు. దాత హరిబాబుశర్మను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌తోపాటు గ్రామస్తులు అభినందించారు.

నోట్‌బుక్స్ పంపిణీ


నోట్‌బుక్స్ అందజేస్తున్న కట్ట స్వామి

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండలంలోని తేరట్‌పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులను ఆ సంఘం మండల అధ్యక్షుడు కట్ట స్వామి అందజేశారు. కార్యక్రమంలో కట్ట నాగరాజు, సాయి, శేఖర్, అనిత, శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు గ్రంథాలయ చైర్మన్ శుభాకాంక్షలు


బొకే అందిస్తున్న మల్లికార్జున్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి, రామగిరి(నల్లగొండ) : కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి మంగళవారం నల్లగొండలో కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి ఉన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి


నల్లగొండ : సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు


చిట్యాల : ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి


శాలిగౌరారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో..


మునుగోడు : నివాళులర్పిస్తున్న నాయకులు


నల్లగొండ : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 192వ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నలగొండ వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమళ్ల శంకర్, అల్లి సుభాష్‌యాదవ్, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పుట్ట కోటయ్య, చర్లపల్లి గౌతం, జంజిరాల గిరి, సైదులు, ఇరుగు శంకర్, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

సావిత్రీబాయి పూలే జయంతిని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని అరోరా జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్, రేముడల రూన్సీ, అజయ్, మణి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : స్త్రీల విద్యను మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టి విద్యావ్యాప్తికి కృషిచేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు అన్నారు. మంగళవారం సావిత్రీబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకుని స్థానిక గడియారం సెంటర్‌లో పూలే విగ్రహం వద్ద సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు కంది సూర్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, నల్ల సోమమల్లయ్య, విశ్వనాథం, కాశయ్యగౌడ్, శంకర్‌ముదిరాజ్, రాములు, రమేష్, శ్యాంసుందర్, శంకరాచారి, సత్యనారాయణ, లాలయ్యగౌడ్, భిక్షమయ్య, సీతారాములు, కృష్ణయ్య, పరమేష్, ఆనంద్, సాయిబాబా పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భూతం అరుణకుమారి, దండెంపల్లి సరోజ, కునుకుంట్ల ఉమారాణి, బొల్లెపల్లి మంజుల, ఎండీ సుల్తానా, రాములమ్మ పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

సావిత్రీబాయి పూలే జయంతిని స్థానిక గడియారం సెంటర్లో పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దుడుకు లక్ష్మీనారాయణ, కె.పర్వతాలు, మిరియాల వెంకటేశం, ఎల్‌వీయాదవ్, బరకం శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, జానార్దన్ గౌడ్, రుద్ర లక్ష్మీనారాయణ, మానుపాటి భిక్షం, చిలుకూరి శ్రీను, పద్మ, దుర్గ, రాధిక, వెంకటాచారి, క్రాంతి, సతీష్, శ్రీనివాస్,, దేవయ్య, తిరుమలేష్, నవీన్, వినోద్‌కుమార్, కర్ణాకర్ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : మహిళల విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని విద్యాశాఖ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంఈఓ మేకల నాగయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పోతుల గోపాల్, అరుణారాణి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లో కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు. కొండ శంకర్‌గౌడ్, ముద్దం విజయ్, బూత్కురి వెంకట్‌రెడ్డి, అంజన్‌కుమార్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను చిట్యాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్, ఎంఈఓ నర్సింహ, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

సావిత్రీబాయి పూలే జయంతిని చిట్యాలలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కందుల అనిత, అర్రూరి సత్తయ్య, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, గ్యార మారయ్య, బోడ శ్రీను, బొడ్డు బాబురావు, ఈసం రాజు, కోనేటి యాదయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి వైస్ ఎంపీపీ యాదగిరి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, గాలి నర్సింహ, చింతపల్లి బయన్న, దండు రవి, కొప్పు శ్రవణ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : సావిత్రీబాయిపూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి 192వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు శాలువా కప్పి సన్మానించారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు జెడ్పీటీసీ ఎర్ర రణీల, శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వి హాజరై సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఎంపీడీఓ లక్ష్మయ్య, సర్పంచ్ బట్ట హరిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : సావిత్రీబాయిపూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి 192వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు శాలువా కప్పి సన్మానించారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

చండూరు : సావిత్రీబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని తేరట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరామ్ నాయక్ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయురాలు పి.రాణి, పాఠశాల పారిశుద్ధ్య కార్మికురాలు భూలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ ఉషారాణి, ఆయాలు లక్ష్మమ్మ, కొండమ్మలను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సాయిరాం, నరసింహ, మురుసు మల్లేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు : సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా మంగళవారం మునుగోడులో ఉజ్వల రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బొడ్డు నాగరాజుగౌడ్, మాదగోని నరేందర్‌గౌడ్, పోలే వెంకటేశ్వర్లు, ఏర్పుల నగేష్, మునగాల శ్రీనివాసచారి, శిరగమల్ల హరిబాబు, మునుగోటి సైదులు, సాజీద్, ప్రసాద్, దోమలపల్లి రాకేష్ పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : సావిత్రీబాయిపూలే జయంతిని మంగళవారం మండల కేంద్రంతోపాటు పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. గిరి నరసింహ, మాజీ ఎంపీటీసీ బాలయ్య, ఎరుకొండ లింగస్వామి, యాదయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిలో..

నాంపల్లి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ, తదితరులు


గట్టుప్పల : ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమంలో మాట్లాడుతున్న లచ్చిరామ్‌నాయక్


మర్రిగూడ : సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

పట్టుబడిన వాహనాలకు వేలం

నకిరేకల్ : స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిని ఒక ద్విచక్ర వాహనం, ఒక మహీంద్రా ట్రాక్టర్‌కు ఈ నెల 5వ తేదీన ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ శేఖర్, ఎస్ఐ రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచినవారు వెయ్యి రూపాయలు చెల్లించి టోకెన్ తీసుకోవాలని కోరారు. పాట అనంతరం రానివారికి నగదు తిరిగి ఇస్తామన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రామగిరి(నల్లగొండ) : ఐలు(ఆల్ ఇండియా న్యాయవాదుల సంఘం) సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి అనంతుల శంకరయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సంద యాదయ్య, ఏనుగు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాదులు పి.బ్రహ్మచారి, ఎస్.భీమార్జున్‌రెడ్డి, మామిడి ప్రమీల, ఎం.ఆదిరెడ్డి, ఎం.బాలయ్య, ఎం.లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్వాయి వెంకట్‌రెడ్డి, మాస బాలరాజు ఆవిష్కరించారు. సర్పంచ్ నల్లా యాదయ్య, ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీటీసీ సిలివేరు విష్ణు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ గురువారావు, నోడల్ అధికారి సుధాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భిక్షమయ్య, బిట్టు శ్రీను, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత


పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల : పట్టణంలోని శాఖా గ్రంథాలయానికి మంగళవారం పలువురు ఉపాధ్యాయులు రచించిన పుస్తకాలను అందజేశారు. ఉపాధ్యాయులు దాసరి శ్రీరాములు రచించిన «పద్మశ్రీ పలుకులు» పుస్తకం, పెరుమాళ్ళ ఆనంద్ రచనలు కాల స్వర్ణ, బాలల కథల బండి, పొగడపూలదండ పుస్తకాలను గ్రంథాలయ చైర్మన్ దాసరి నర్సింహ, గ్రంథాలయాధికారి సందినేని అనిల్‌కుమార్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, ఉపాధ్యాయులు పగిడిపాటి నర్సింహ, గోలి భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.

రైస్‌మిల్లు సీజ్ ఎత్తివేత

చండూరు : మున్సిపాలిటీ పరిధిలోని రైస్ మిల్లులో పీడీఎస్ బియ్యం ఉన్నాయనే అనుమానంతో స్టేట్ విజిలెన్స్ అధికారులు రెండు రోజుల క్రితం సీజ్ చేసిన విషయం విదితమే. మిల్లులో ఉన్నవి పీడీఎస్ బియ్యం కాదని ల్యాబ్ రిపోర్టు మేరకు అధికారులు సోమవారం మిల్లు సీజ్ తొలగించారని మిల్లు యాజమాని గట్టు శ్రీనివాస్ మంగళవారం తెలిపారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం


నార్కట్‌పల్లి : టీఎల్ఎం మేళాలో ఏర్పాటుచేసిన స్టాళ్లను తిలకిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి


మునుగోడు : టీఎల్ఎం మేళాను పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి


శాలిగౌరారంలో..

నకిరేకల్ : తరగతి గదిలో పాఠాలు బోధించడంతోపాటు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మంగళవారం మండల స్థాయి బోధనాభ్యసన సామగ్రి మేళా (టీఎల్ఎం)నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ కరోనా సమయంలో విద్యార్థులు బోధనాభ్యాసంలో వెనుకబడిపోవడం వల్ల ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ టీఎల్ఎం మేళాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంఈఓ మేకల నాగయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పోతుల గోపాల్, అరుణారాణి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మేళా

నకిరేకల్ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన టీఎల్ఎం మేళాలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు స్వయంగా తయారు చేసిన సామగ్రిని స్టాల్స్‌లో ప్రదర్శించారు. ఈమేళాలో నాలుగు విభాగాల్లో ఒకటి నుంచి 5 వరకు కేటగిరి వారీగా మొత్తం 20 ఎంపిక చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగో, ఐదో బహుమతుల చొప్పున అందజేశారు. వీరు జిల్లాస్థాయి మేళాలో పాల్గొంటారని ఎంఈఓ నాగయ్య తెలిపారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనాభ్యసన సామగ్రి(టీచర్ లెర్నింగ్ మెటీరియల్) మేళాను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం ప్రారంభించారు. స్టాల్‌లో ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన పలు రకాల టీచింగ్ ఎయిడ్స్‌ను ఆయన పరిశీలించారు. టీఎల్ఎంలో సబ్జెక్ట్‌లవారీగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం పీఆర్‌టీయూ నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, వైస్ ఎంపీపీ ఏడుకొండలు, ఎంఈఓ మేక నాగయ్య, ఊట్కూరి ఏడుకొండలు, మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి అర్థమయ్యేరీతిలో బోధించాలి

మునుగోడు : ప్రతి విద్యార్థికి అర్థమయ్యేరీతిలో పాఠాలు బోధించాలని డీఈఓ భిక్షపతి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మునుగోడు ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన టీచర్ లెర్నింగ్ మేళా (టీఎల్ఎం)ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినూత్న పద్ధతుల్లో విద్యా బోధన చేస్తూ ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగేవిధంగా ఉపాధ్యాయులు తోడ్పడాలన్నారు. తొలి మెట్టు కార్యక్రమం ద్వారా మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఎంపీపీ కర్నాటి స్వామి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీటీసీ బొడ్డు శ్రావణినాగరాజుగౌడ్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, టీఎల్ఎం నోడల్ అధికారి అంజిరెడ్డి, కె.రత్నయ్య, భిక్షపతి, దుర్గయ్య, యూసుఫ్‌పాష, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా రాణించాలి

చిట్యాల : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా రాణించేలా ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాలలో టీఎల్ఎం మేళాను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్, ఎంఈఓ నర్సింహ, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు సీహెచ్.నర్సింగరావు, జి.మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాంపల్లిలో..

నాంపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవార టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి మేళాకు హాజరై ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్‌బీశాస్త్రీ, ఎంఈఓ గురువారావు, ఎంపీడీఓ శేషకుమార్, మండల నోడల్ అధికారి నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : మండల స్థాయి బోధనాభ్యాసన సామగ్రి మేళాను మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి మేళాను తిలకించారు. అదేవిధంగా సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహ, నోడల్ అధికారి రఘుప్రసాద్, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, కనకమ్మ, భాగ్యమ్మ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యాణాల అశోక్‌రెడ్డి, సర్పంచ్‌లు దూదిమెట్ల స్రవంతి, మల్లేశం, మల్లేశం, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సూదిరెడ్డి రవీందర్‌రెడ్డి, మాదనయ్య, శ్రీనివాస్, మణిరాజ్ తదితరులు ఉన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి : విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికితీయాలని ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనాభ్యాస సామగ్రి మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పెరమాళ్ల శేఖర్, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, జిల్లా సెక్టోరియల్ అధికారి రామచంద్రునాయక్, ఎం వెంకట్‌రెడ్డి, ఎంఈఓ నాగయ్య ఉన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బోధనాభ్యసన సామగ్రి(టీఎల్ఎం) మేళాను జెడ్పీటీసీ ఎర్ర రణీల మంగళవారం ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధనాభ్యసన సామగ్రిని పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, సర్పంచ్ బట్ట హరిత, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఇన్‌చార్జ్ ఎంఈఓ నాగయ్య, స్థానిక జెడ్పీ ఉన్నతపాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యతాప్రమాణాలతో పనులు పూర్తిచేయాలి


పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

నల్లగొండ, రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతాప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బస్తీలోని మోతి కుంట వద్ద ఉన్న దోబీ ఘాట్ పనులు దాదాపు పూర్తి కావొస్తున్నాయని, ఇప్పటికే ప్రహరీ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులకు ఇంకా రూ. 20 లక్షలు అవసరం ఉందని అందుకోసం సీడీఎంఆర్‌కు లేఖ రాసినట్లు వివరించారు. అనంతరం కొండచెల్మ బావిని పరిశీలించారు. బావి చుట్టూ టైల్స్, ప్లాట్‌ఫామ్, నేమ్ బోర్డు ఏర్పాటు చేసి జనవరి 26 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి మర్రిగూడ బైపాస్ వద్ద నిర్మించనున్న ఫ్లై ఓవర్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న భవనాలను తొలగించాలని యజమానులకు సూచించారు. రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఫ్లై ఓవర్ రెండు సంవత్సరాల్లోగా పట్టణ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఫ్లైఓవర్ పనులతోపాటు సర్వీస్ రోడ్లను కూడా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈ అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, జేపీఈ ఖాదర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఆర్అండ్‌బీ ఎస్ఈ నరసింహ, డీఈ బషీర్, ఏఈ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషిచేయాలి

కేతేపల్లి : బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని బండెపాలెం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి, వేణుమాధవ్, యాదగిరి పాల్గొన్నారు. పార్టీలో చేరినవారిలో మారం మీనారెడ్డి, దూదిపాల సాగర్‌రెడ్డి, వంగూరి ఏసు, అరుణ్‌కుమార్, ప్రశాంత్ ఉన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామాల్లో అభివృద్ధిని చూసి ప్రజలు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మండలంలోని తొండల్‌వాయి గ్రామ పంచాయతీ ఏడో వార్డు సభ్యురాలు చింత నర్సమ్మ, తొమ్మిదో వార్డు సభ్యురాలు ఉషమ్మ యాదగిరి మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో ఉప సర్పంచ్ చింత సుధాకర్, మాజీ సర్పంచ్ చింత ప్రమీల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి వెంకన్న, చింత ప్రవీణ్, చింతా మధు, తదితరులు ఉన్నారు.

ఎట్టకేలకు రెగ్యులర్ వైద్యుల నియామకం

మునుగోడు : రెండేళ్లుగా మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్టర్ వైద్యులు వైద్యసేవలు అందిస్తున్నారు. వారు తమ ఇష్టానుసారంగా విధులకు హాజరవుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించలేకపోయేవారు. రెగ్యులర్ వైద్యులు పనిచేసిన సమయంలో రోజుకు దాదాపు 200 నుంచి 250 వరకు రోగులు వచ్చి వైద్యసేవలు పొందేవారు. వారు ఇతర ప్రాంతాలకు వెళ్లడం, కాంట్రాక్ట్ వైద్యులు అంతంత మాత్రంగా వైద్యసేవలు అందిస్తుండడంతో ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య పడిపోయింది. దీంతో మునుగోడు ఆస్పత్రికి రెగ్యులర్ వైద్యులను నియమించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అనేకమార్లు ఉన్నతాధికారులను కోరారు. స్పందించిన అధికారులు ఇటీవల ఇద్దరు రెగ్యులర్ వైద్యులు మాధురి, నర్మదలను నియమించారు. మంగళవారం వారు విధుల్లో చేరారు.


రోగులతో మాట్లాడుతున్న నూతన వైద్యులు